# ఒక పువ్వు కథ

అదొక ప్రశాంత ప్రభాతము.

మసకచీకటి తెరలింకా భూమిని కప్పుకొనున్నాయి. ఆ నిశ్శబ్దవాతావరణాన్ని ఒత్తిపలుకుతుందో అన్నట్లుగా దూరాన సన్నాయి సవ్వడి గుబులుగుబులుగా వినవస్తూంది. పొలాన కాబోలు నీరు తోడుతున్నపుడు బావి గిలక 'కిఱ్ఱు' 'కిఱ్ఱు' సంగీతం, పల్లె పదాల రాగాలతో కలిసి గిలిగింతలు పెడుతూంది. ఇంతలో రెక్కల రెపరెప శబ్దంతో కాకమ్మ రెక్కలు రెపరెపలాడించి, 'కాఁ కాఁ' అని తనవారిని తట్టి లేపింది. పిచ్చుకమ్మల కిచకిచలతో చెట్లకన్నింటికి గొంతులు వచ్చినాయి. అపుడే కోయిలమ్మ గొంతు సరుదుకొని 'కుహూ, కుహూ' మని తేనె వాకలను గాలి అలలలో ఒలికించింది. ఇన్ని గొంతులొక్కమారుగా మేలుకొలుపు లాలపించే సరికి, ప్రకృతిమాత కన్నులు నులిమికొని లేచి చిరునవ్వు నవ్వింది ఆ చిరునవ్వు చల్లని వెలుగునంతా తూరుపు దిన పులుముకొంది. ఆ కాంతిలో మింటిలోని వెలుగు చుక్కలు వెలవెలబోయి మూతులు ముడుచుకున్నాయి. తూరుపునుండి వెలుగు వెల్లువై వచ్చింది.

దూరాన ఒక గుడి గోపురం కనబడుతూంది. అదే గుడితోట. బారులు తీరిన పూలమొక్కలూ, గుబురులై మొలిచిన పూపొదలతో, ఆతోట తోటంతా నేలతల్లి సృష్టికర్తకిస్తూన్న కుసుమాంజలిలా వుంది. తోట నడుమ కొలనులో నీరు కానరాకుండా కప్పిన తామరాకుల నడుమ విరిసీ విరియని పద్మాలు ఆకసంలోని నక్షత్రాల్లా మెరుస్తున్నాయి.

తోట కంచె కవల గంగరేణు చెట్టొకటి మొలించింది. దాని కొమ్మలన్నీ గుడితోటలోకి తొంగిచూస్తున్నాయి. ఆ గంగరేణు చిటారు

'కేసరి'

కొమ్మలో ఒక తేరిన మొగ్గ లేతగాలులుయ్యాలలూపుతూంటే ఇంకా నిద్రపోతూంది. ఇంతలో కొమ్మ గూటిలోని కాకమ్మ 'కాఁ'మని కేకేసేసరికి మొగ్గ ఉలికిపడి లేచింది. అపుడపుడే తూరుపు దిక్కున తొంగిచూస్తూన్న దినకరుని తొలికిరణాలు తన్నొక్కమారు చక్కిలిగింతలు పెట్టగా, గంగరేణు మొగ్గకు పులకలు తోడిగాయి. మధురమైనవేవో క్రొంగ్రొత్తభావాలుక్కిరిబిక్కిరి చేసినాయి. అపుడే విరిసిన రెక్కల అపరంజి బంగరు రంగు సూర్యుని తొలి వెలుగులో మరింత కాంతులినినాయి. ఆ పూగుమ్మలో క్రొత్త ఆశలుబికినయి. వయసుతీవి మెరిసింది. సూర్యుడు తనకోసమే, తన కడగంటి చూపుకోసమే తనవైపు వొస్తున్నాడనుకుంది గంగరేణు గర్వంతో ఒకసారి క్రిందికి చూచింది. క్రింది తోటంతా ఒక్కసారి తన్ను చూచి నవ్వినట్లైంది!

గంగరేణు చురచుర చూచింది— "నేలను పొరలుతూన్న యీ సంపెంగకింత గర్వం పనికిరాదు! ఇంతలేని మల్లెకింత ఉడుకెందుకో? ఈ గులాబికి తన తోబుట్టువులు ముండ్లు జ్ఞాపకం రావేమొ? చాటంత మొగంతో యీ తామర కెందుకింత కావరం?...ఏం చూచుకొని చెప్మా వీటికింత మిడిసిపాటు? ఒక్కదానికైనా నా బంగరు మేని వుందా?" అనుకొని యీసడించుకుంది. గంగరేణు వయసు కావరానికి మల్లెలు పకపక నవ్వినాయి! సంపెంగ కన్నుగీటింది! గులాబి పక్కుమంది!—ఈ పువ్వుల నవ్వులతో మలయానిలుడుక్కిరిబిక్కిరైనాడు!

* * *

ఇంతలో గుడితోటలో కెవరో ముదుసలి ప్రవేశించాడు. చేతిలో తాటాకు బుట్టుంది, తోటమాలి కాబోలు! గోవిందనామాలు రాగాలు తీస్తున్నాడు. కూడా ఒక బుడుతడు చేయి పట్టుకొని తాత

అడుగులకు సరిగా వడిగా నడుస్తున్నాడు.

"తాతోయ్! నీతోనే కూడా పూలు కోస్తానే! దేవుడిపూలు నేను కూడా కోస్తానే? తాతోయ్...?" కీచురాయి గొంతుతో అరుస్తూ తాత పైకొంగు లాగుతూంటే పారాయణేం సాగుతుంది?

"ఒరేయ్, బుజ్జిగా ఏమిట్రా నీ గోల? పూలు కోస్తే కోశావు గాని, మొగ్గలు మాత్రం తుంచి పాడుచేయకు" అని అదిలించాడు.

"ఒహోయ్ నే పూలు గోస్తానే, దేవుడి పూలు కోస్తానే!" అని కేకలేస్తూ, చేతిబుట్ట వూగులాడించుకుంటూ ముందుకురికాడు బుజ్జిగాడు తోటమాలి తాతయ్య గోవిందనామాలు పాడుకుంటూ పూలు కోయడం మొదలెట్టాడు.

గులాబి, సంపెగ, మల్లె, మొల్ల మొదలైన పూలన్నీ పోటీలుపడినై, తోటమాలి పూలబుట్టలో చేరడానికి దేవుని కంఠసీమ నలంకరిస్తామని, పాదాలను ముద్దుకుంటామని తహతహపడ్తున్నాయవి! ఆ దయామయుని సన్నిధి చేరడంకంటే కోరగల దేముంది?

తోటమాలి పూలబుట్ట నిండింది. మనవడికోసం యిటు అటూ చూచాడు.

"ఒరేయ్ బుజ్జిగా! ఏమున్నావురా బుజ్జీ?"

ఊహుఁ...బదుల్లేదు...తాతయ్య కటపటలాడుతున్న గుండెతో నలువైపుల కలియజూచాడు.

"బుజ్జాయ్! ఓయ్ బుజ్జిగా!"

వెనకనుండి కీచు గొంతు "తాతోయ్" అంటూ వినిపించింది తాత అటుచూచి "హమ్మయ్య" అనుకొని ఆవైపు నడిచాడు. కుఱ్ఱాడు గంగరేణు కొమ్మలక్రింద పైకి చూస్తూ కనిపించాడు వాడి బుట్టలో గరికపూలూ ఇంకా ఏఁవేవిటో పిచ్చిపూలు నిండున్నాయి. తోటమాలి తనలో తాను నవ్వుకుంటూ "ఇదేమిట్రా, బుజ్జిగా?" అనడిగాడు

"దేవుడి పూలు తాతయ్యా, దేవుడి పూలు! ... తాతోయ్ తాతోయ్! అల్లదిగో ఆపూ గోసియ్యే!" అని తన చిట్టివేలు గంగరేణు చిటారుకొమ్మవైపు చూపించాడు. తాతయ్య పైకి చూచాడు—చిటారు కొమ్మ మీద గాలికెరటాలలో వుయ్యాల లూగుతున్న గంగరేణు పూవు! ఫక్కున నవ్వాడు తోటమాలి ఉలిక్కిపడింది గంగరేణు! "ఆ పూవట్రా దేవుడికి?"

"ఆహఁ, హఁ తాతోయ్! ఆ పూవు కోసియ్యే! అల్లపూవు గావాలే, తాతోయ్!" అంటూ మారాం ప్రారంభించేసరికి తాతకి చికాగేసి "వెధవ, పట్టినపట్టు వదలడు మరీను! పద, పద పూజారయ్య కాచుకోనుంటారు" అని అదమాయించేసరికి మనవడు "ఊఁ" అంటూ బూరోగ అందుకున్నాడు. తాత "హరి పిడుగా" అంటూ పొడుగాటి తన చేతికఱ్ఱతో గంగరేణి పూవు నందుకోబోయాడు. ఒక్క తాపుకే గంగరేణు "అబ్బా" అంటూ కొమ్మ నుండి విడిపోయి, గాలిలో అల్లలాడుతూ నేల వ్రాలింది. మనవడి మొగం వికసించింది. గంతులు వేస్తూ ఆ పూవు నేరి చేతబట్టేడు.

ఇంతలో గుడిగంటలు మ్రోగాయి తోటమాలి తత్తరపాటుతో "అమ్మోయ్! పూజ వేళైంది పదోయ్ పద!" అని గుడివైపు కదిలాడు బుజ్జడితో. వాడు తన చేతిలోని గంగరేణును కన్నులింతింత చేసి చూస్తూ, దాంతో ఏదో సరసాలాడుకుంటూ, మురిసిపడుతూ నడుస్తున్నాడు తాతతో. గుడి చెంతకొచ్చింది. "తాతా! ఈ పూవు దేవుడికిస్తానే! ఎంతందంగుందో చూడే!" అని తన మురిపాలు చూడని తాతయ్య చేయి గుంజడం మొదలెట్టాడు. గంగరేణు హృదయంలో ఒక్క ఆశారేఖ తళుక్కుమంది - "దేవుని పాదాలనైనా తాకుదామని." తాతయ్యకు వేళైపోయిందని అసలే దిగులు, యీ గుంటడిపోటొకటి తట్టు, మహా చిరాకేసి "ఏమిట్రా, నీ పోకిళ్లు! పూవిస్తాడట, పూవు! వెధవ పూవు, వాసనా లేదు, గీసినా లేదు! ఏం అందంరా, ఏడ్చినందం? వాసన లేని అందం?" అంటూ మనవడి చేతిలోని గంగరేణు నలా లాగి గిరాటేసేడు కొనవూపిరితో నున్న గంగరేణు గుడిమెట్లపై వాలింది నిరాశతో, తన్ను తానే యేవగించుకుంటూ! కుఱ్ఱడు "ఊఁ ఊఁ" లాడుతూ, తిరిగి తిరిగి చూచుకుంటూ గుడిలో కెళ్లాడు తాతతో. పాపం! గంగరేణు గుడిలోకి జాలి చూపులు చూచింది!

ఇంతలో భక్తజనం ఆలయాన్ని ప్రవేశిస్తున్నారు అందులో ఒక భక్తుడు, లంబోదరుడు "మాధవా! ముకుందా! శ్రీహరి!" అని ఆయాసంతో పలుకుతూ గుడిమెట్లె

# గురుదక్షిణ

'శాండిల్య'

పూర్వం సీతానగరం అనే పట్నంలో ధీరశర్మ అనే పిల్లవాడుండేవాడు అతడికి సంగీతం అంటే చాలా ఇష్టం వచ్చీ రాని ధోరణిలో పాడుతూండేవాడు. ఎక్కడో డొక్కులాంటి వీణ నొకదానిని సంపాదించాడు ధీరశర్మ. దానిమీద సరళీస్వరాలు సాధన చేస్తూండేవాడు అతనికి శాస్త్రీయమైన సంగీతం నేర్చుకోవాలని అభిలాష ఉండేది కాని చెప్పేవారు ఎవరూ దొరకక వినికిడిగా వచ్చిన సరళీస్వరాలు ఆ వీణమీద వాయిస్తూ ఉండేవాడు.

అసలతని గ్రామం విశ్రుష్టపురం. అయితే ఆ ఊళ్ళో జీవనోపాధికి, విద్యాభ్యాసానికి సౌకర్యంలేక సీతానగరం ప్రవేశించాడు అతడికి తల్లిదండ్రులు లేరు. ఏకాకి. ఒక్కడూ ...లేక, ఎవరూ చేరదీయువారు లేక ఈ నగరం వచ్చాడు కాని, ఈ నగరంలోనూ ఎవరూ ఇతనికి అండదండగా ఆదుకొనేవారు లేకపోయారు అందువల్ల సీతానగరపు ఉత్తరభాగాన, ఒక చిన్న కుటీరం నిర్మించుకొని, అందులో ఉంటూండేవాడు ధీరశర్మ ఇంటికెదురుగా బ్రహ్మాండమైన రావి చెట్టు ఒకటి ఉండేది. ఊరిచివర ఉన్న ఆ రావిచెట్టు వచ్చేపోయే బాటసారుల పాలిట కల్పవృక్షంలాగా ఉండేది. పగటిపూట ఆ చెట్టు క్రింద బాటసారులు విశ్రమించి వెళ్ళిపోతూండేవారు. ధీరశర్మ ఇల్లు చిన్నదైనా, ఈ రావిచెట్టు నీడ అతడికి చాల సహాయకారిగా ఉండేది. ఉదయం నగరంలో యాయవారం చేసుకొని, మధ్యాహ్నానికి ఇల్లు చేరేవాడు ధీరశర్మ. ఇంటికి రాగానే వంటచేసుకొని, భోజనంచేసి కాసేపు విశ్రమించేవాడు. రాత్రిపూట ఈ రావిచెట్టు క్రింద కూర్చొని, వీణ సాధనచేసేవాడు. ఇదీ అతడి దినచర్య. ఇక్కడా అతడికి సరియైన గురువు లభించలేదు. అందువల్ల గురువుగారి నన్వేషించటం మాని, పట్టుదలతో, స్వయంకృషి వల్లనే సంగీతాన్ని సాధించాలన్న నిర్ణయానికి వచ్చాడు విడవకుండా సాధన చేస్తూండేవాడు.

ఇలా ఉండగా ఒకనాటి రాత్రి అప్పుడే భోజనం ముగించుకొని వచ్చి కూర్చున్న ధీరశర్మకు-వీణ మీద మునుగు తీయగానే పిడుగులు పడుతున్నట్లు "ఆగు! ఆగు!" అన్న కంఠధ్వని వినిపించింది. వెంటనే ధీరశర్మ నలువైపులా పరికించాడు ఎవరూ కనిపించలేదు. చెట్టుపైకి దృష్టి ప్రసరించాడు. అక్కడా ఎవరూ కనిపించలేదు. కాని, మాటలు ఇలా వినిపించాయి:

"ధీరశర్మా! నీ వాద్యము వినలేక చస్తున్నాను. దయచేసి నేటినుండి ఇక్కడ వాయించటం మానెయ్యి బాబూ! నీకు చాలా పుణ్యముంటుంది లేదా నన్ను పొమ్మంటే నా దారిన నేను పోతాను," అని.

ధీరశర్మకు ముచ్చెమటలు పోసాయి మనిషి కనపడకుండా మాటలు వినిపిస్తున్నాయంటే— ఇది ఏ దయ్యమో, భూతమో అని చాలా భయపడ్డాడు కాని ప్రతినిత్యము తాను ఇక్కడ ఉండవలసినవాడు కనుక భయపడి లాభం లేదని మొండిధైర్యం తెచ్చుకొని, "ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాడు.

ఆ గొంతు ఇలా చెప్పింది:

"ధీరశర్మా! నేను ఒక బ్రహ్మరాక్షసిని! ఎన్నిరోజులుగానో ఈ చెట్టుమీద కాలం గడుపుతున్నాను. ఇన్నిరోజులుగా నాకు ఎలాంటి ఇబ్బందిలేకుండా జరిగిపోతోంది. కాని, కొన్నిరోజులుగా నీ విచ్చటికి రావడం, ఈ చెట్టుకిందే సంగీత సాధన మొదలెట్టడం నాకు

---

కుతూ, తుదిశ్వాసాలు గడుపుతూన్న గంగరేఖపై తన పాదాన్నుంచాడు "భగవాన్" అంటూ కన్నుమూసింది గంగరేఖ, భగవంతుని కాకున్నా, భక్తుని పాదానైనా తాకేనుగదా అన్న సంతృప్తితో! ★